


నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**గుంటూరు పల్నాడు**

ఆదివారం 25 మే 2025 - పేజీలు 8


- కొరవడుతున్న పురోగతి
- చేష్టలుడిగిన కార్మిక శాఖ
- బాల కార్మికుల లెక్కలు తేల్చడం లో విఫలం
- నిర్వీర్యం గా మారిన బాల కార్మిక చట్టాలు

ఉమ్మడి గుంటూరు జిల్లా లో బాల కార్మికుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా పొట్ట గడవటం కష్టమైన అనేకమంది తల్లిదండ్రులు పిల్లల్ని చదువులు మానేయించి కార్మికులుగా మార్చేస్తున్నారు. పలక, బలపం పట్టి ఉత్సాహంగా ఆటపాటతో చదువుకోవాల్సిన చిన్నారులు పలుగు పారా ఎత్తి, తాపీ పట్టి, బొచ్చెలు మోస్తూ, రాళ్లు కొడుతూ దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారు. సగటు మనిషి జీవనం ముందుకు సాగటం కష్టమైన తరుణంలో కోట కూడు గడవక పిల్లల చేత వెట్టి చాకిరీ చేయించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బాల కార్మికులను గుర్తించి వారిని చదువు వైపు దృష్టి మరల్చటానికి ఆ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బాల కార్మికుల హక్కులు, వారికోసం రూపొందించిన చట్టాలను అధికారులే నిర్వీర్యం చేస్తున్నారనటంలో ఎలాంటి సందేహం లేదు. వెట్టి చాకిరి చేయించుకుంటున్న యజమానులపై చర్యలు తీసుకోవడానికి కార్మిక శాఖ అధికారులు భయపడిపోతున్నారు.. - గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో

వార్త 3 లో...

# బాల్యం బందీ ఖానా..!




## శంకర విలాస్ రైల్వే బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ భార్గవ్ తేజ ఆదేశం
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ నగరపాలక సంస్థ కమిషనర్

మిగతా 7 లో...

## ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు

- పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను

మిగతా 7 లో...

## వెల్దుర్తిలో ఇద్దరు టీడీపీ నాయకుల దారుణ హత్య

- ఆధిపత్య పోరే కారణమా?
- వాహనంతో ఢీ కొట్టి చంపారు




**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

వెల్దుర్తి మండలంలో శని వారం జరిగిన ఇద్దరు అన్న దమ్ముల దారుణహత్య స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు

మిగతా 3 లో...

## మంత్రి నారా లోకేష్ సహకారంతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల మండల పరిధిలోని పేరు గలపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాల నందు శనివారం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర మంత్రివర్యులు, మంగళగిరి నియో జకవర్గం శాసనసభ్యులు ఐటి శాఖ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో సుమారు 15 మంది మహిళలకు కుట్టు మిషన్ కేంద్రాన్ని





ప్రారంభించారు. 15 మంది మహిళలకు ఈ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకో నున్నారు. ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని పద్మశాలియ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ ,వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య దేశం పార్టీ అధ్యక్షురాలు అనిత, ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీలు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, ఉన్నం ఝాన్సీ రాణి మంగళగిరి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆరుద్ర భూలక్ష్మి డిసి చైర్మన్ గౌరనేని అనిల్ మంచికలపూడి వైష్ణవి, అశోక్, నాగేశ్వరరావు, కేసం నేని వాసు బాబు. మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి నియోజకవర్గంలో ఎల్‌వోసీ చెక్కులు పంపిణీ

**- మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో చెక్కులు పంపిణీ చేసిన నాయకులు**



**మంగళగిరి, మేజర్ న్యూస్:**
అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు శనివారం బాధిత కుటుంబాలకు అందజేశారు. దుగ్గిరాల మండలం పేరకలపూడి గ్రామానికి చెందిన నల్లగోర్ల వెంకటరమణకు రూ. 2,18,600 లక్షలు, పెదవడ్లపూడి గ్రామానికి చెందిన షేక్ జాన్ బాషాకు రూ. 2,00,000 లక్షలు లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో మంత్రి నారా లోకేష్ సీఎం సహాయనిధి నుంచి చెక్కులు మంజూరు చేయిస్తున్నారని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ వైద్యశాలలో లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, కంచర్ల బద్రి, మీనుగుల వెంకటేష్,షేక్ ఇసుబ్, షేక్ మీరా వలి తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల. మండల పరిధిలోని మోరంపూడి గ్రామం నుంచి పేరు గల పూడి గ్రామం శివారు వరకు నిర్మాణా నికి శనివారం నాయకులు శంకుస్థాపన నిర్వ హించారు. ఒక కోటి 65 లక్షల రూపా యల వ్యయంతో సుమారు 3.2 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణా నికి అర్చకులు వేదమంత్రాలు నడుమ, భూమి పూజ చేసి, కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి పనులను ప్రారంభించారు. ఈ





కార్యక్రమంలో పద్మ శాలియ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, ఎంపీపీ షేక్ జబీన్, మండల అధ్యక్షురాలు కేసంనేని అనిత, డిసి చైర్మన్ గౌరనేని అనిల్, మాజీ ఎంపీపీలు వెని గళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, ఉన్నం ఝాన్సీ రాణి, ఎంపీడీవో ఏ.శ్రీని వాసరావు, గ్రామ అధ్యక్షులు జి.సత్య నారాయణ, తోటకూర సీతారామయ్య, చంటి శ్యాంబాబు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయము కలిగిస్తూ ప్రధాన రహదారిలోనే చిరు వ్యాపారస్తులు

### పట్టించుకోని పోలీసులు, పంచాయతీ అధికారులు

పెదకాకాని, మేజర్ న్యూస్:–
పెదకాకాని ప్రధాన రహదారులైన వెనిగండ్ల, శివాలయం రోడ్డులో ఎస్బిఐ బ్యాంకు సమీపంలో, కెనరా బ్యాంకు వద్ద, సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ప్రధాన రహదారికి మార్జిన్ దాటి కూడా టిఫిన్ బండ్లు, వాటర్ ప్లాంట్లు, చిరు వ్యాపారస్తులు తోపుడుబండ్లు తో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారు. రోజు రోజుకి చిరు వ్యాపారస్తులు తమ తోపుడు బండ్లతో రోడ్డు ఆక్రమిం చుకొని వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని వారంతా ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు.తోపుడుబండ్ల వారు రోడ్లపైకి కాకుండా మార్జిన్ లోపలే పెట్టుకోకుండా పూర్తిగా రోడ్డుపైకి వచ్చి ట్రాఫిక్ తీవ్ర అంతరాయము కలిగిస్తున్న వారిపై పోలీసులు, పంచాయితీ అధికా రులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని ఆ ప్రాంత వాహనదా రులు విమర్శలు చేస్తున్నారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు పెట్టుకోవాల్సి ఉన్న దానిని పాటించటం లేదని ఆ ప్రాంతవాసులు



విమర్శలు చేస్తున్నారు. ప్రధాన రహదారిలో రోడ్లపైకి వచ్చి తోపుడు బండ్లు పెట్టే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ, వాహన చోదకులు, పాదాచార్యులు కోరుతున్నారు.

## వీధి నాటకము ద్వారా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

**ఈపూరు, మేజర్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కేపీ ఈవెంట్స్ కళా బృందంతో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. కార్యక్రమములో భాగముగా గుంటూరు లోని స్వర్ణభారతి నగర్ RDO ఆఫీస్ కూడలిలో వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపిం చదు. హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ రాకుండా ఎటు




వంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలకు కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. కార్యక్రమములో SARDS CSC 2.0 ప్రాజెక్ట్ మేనేజర్ G.కాజ్ కుమార్, కోఆర్డినేటర్స్ A. ఆదాము, P. కిరణ్, G.సునీత, M. సునీత, All CLH staff పాల్గొన్నారు.

# బాల్యం బందీ ఖానా..!

(మొదటి పేజీ తరువాయి)

బాలకార్మికులు ఈ మధ్యకాలంలో విపరీతంగా పోతున్నారు. వారి కోసం రూపొందించిన చట్టాలు చతికిల పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా శ్రామిక శక్తిలో వేలమంది మంది బాలలు ఉన్నారు. ప్రతి 11 మంది పిల్లల్లో ఒకరు వెట్టి చాకిరీ చేస్తూ మగ్గిపోతున్నారు. . దీంతో బాలకార్మిక వ్యవస్థకు అంతం లేకుండా పోయింది. బాలకార్మికుల సంఖ్యపై ప్రభుత్వం వద్ద ఎలాంటి గణాంకాలూ అందుబాటులో లేవని తెలుస్తోంది. సుమారు మూడు దశాబ్దాలుగా ఈ సమస్యను పర్యవేక్షిస్తున్న జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు (ఎన్‌సీఎల్‌పీ)కి సరైన నిధుల కేటాయింపులు లేకపోవడమే అందుకు కారణం. 2016లో సమగ్ర శిక్షా అభియాన్‌లో ఎన్‌సీఎల్‌పీని విలీనం చేసినప్పటి నుంచి బాలకార్మికులకు సంబంధించిన రికార్డులు లేవని, వాటికోసం తరవాతి జనగణన దాకా వేచి చూడాల్సిందేనని గత ఏడాది పార్లమెంటులో

పార్లమెంటరీ స్థాయీ సంఘానికి కార్మిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీన్నిబట్టి బాల కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అవగతమవుతోంది. ప్రతి రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామం, వార్డు, వీధుల్లో పర్యటించి బాల కార్మికుల లెక్కలు తేల్చాల్సిన అధికార గణం ఇంకా నిద్రావస్థలోనే ఉండిపోయింది.

బాలకార్మికుల గణాంకాల కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘం 14 మంత్రిత్వ శాఖలను సంప్రదించినా సరైన సమాచారం లభించలేదంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో తెలుసుకోవచ్చు.. బాలకార్మికుల కోసం ఎన్‌సీఎల్‌పీ నెలకొల్పిన పాఠశాలలు సైతం మూడు, నాలుగేళ్లు పనిచేసి నిధుల కొరతతో మూతపడ్డాయి.



## చట్టాలున్నా ఫలితమేదీ?

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్లో అయిదు నుంచి 14 ఏళ్ల మధ్య వయసులో వేలమంది బాలలు పనుల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. . అదే వయసు వారిలో అనేకమంది చదువు సంధ్య లేక బడి బయట ఉన్నారు. బాలకార్మిక శ్రామిక శక్తిలో 14-17 ఏళ్ల మధ్య వయసు వారు దాదాపు 48 శాతం ఉన్నారని ఇటీవల సేవ్ ది చిల్డ్రన్ సంస్థ లెక్కగట్టింది. వారిలో బాలికల కంటే బాలురే ఎక్కువగా ప్రమాదకర పనుల్లో కొనసాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 80శాతం పిల్లలు ఏదో ఒక పనిలో నిమగ్నమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాలు, పెద్ద పట్టణాల్లో పనులు ఎక్కువగా లభిస్తున్నందువల్ల చిన్నారుల వలసలు కొనసాగుతున్నాయి. యునిసెఫ్ నివేదిక ప్రకారం- పట్టణీకరణ ప్రాంతాల్లో అయిదు నుంచి 14 ఏళ్ల వయసులోని బాలకార్మికుల్లో 50 శాతం పెరుగుదల కనిపించింది. అయితే దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఉత్తరాదిలో బాలకార్మికుల సంఖ్య ఎక్కువగా ఉంది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం వంటి కారణాలతో బడి ఈడు పిల్లలు చదువుకు దూరమవుతున్నారు. కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడానికి తల్లిదండ్రులు వారిని పనులకు పంపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కుటుంబాల అప్పులు సైతం చిన్నారులను బాలకార్మికులుగా మార్చేస్తున్నాయి.

ఏదైనా పనిలో పిల్లలను నియమించడం 2016లో సవరించిన బాల, కౌమారదశ కార్మిక (నిషేధం- నియంత్రణ) చట్టం-1986 ప్రకారం గుర్తించదగిన క్రిమినల్ నేరం. కర్మాగారాల చట్టం-1948 ప్రకారం గనులు, పేలుడు, మండే పదార్థాల తయారీ సంస్థల్లో, ప్రమాదకర వృత్తుల జాబితాలో చేర్చిన పనుల్లో కౌమారదశలో ఉన్నవారిని నియమించకూడదు. ప్రమాదకర పరిశ్రమల్లో బాలకార్మికులను చేర్చుకోవడాన్ని రాజ్యాంగంలోని 24వ అధికరణ సైతం వ్యతిరేకించింది. దేశవ్యాప్తంగా బాలకార్మికుల్లో 55 శాతం వ్యవసాయ రంగంలో ఉన్నట్లు ఐఎల్‌ఓ వెల్లడించింది. 63 శాతం బాలకార్మికులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉన్నారని ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ తెలిపింది. వ్యవసాయేతర ప్రధాన రంగాలన్నింటా బాలకార్మికులు కనిపిస్తారు.

2014 డిసెంబరులో అమెరికా కార్మిక శాఖ బాలకార్మికుల ద్వారా ఉత్పత్తయిన వస్తువుల జాబితాను విడుదల చేసింది. వాటిలో 23 రకాలు భారత్‌లో రూపొందుతున్నట్లు వెల్లడించింది.

## సమష్టి కృషి అవసరం

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకురావాలి. ఉచిత ప్రాథమిక విద్యను అందించడం ద్వారా బడి వయసు బాలలెవరూ విద్యకు, విజ్ఞానార్జనకు దూరం కాకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి. అనాథలకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు జీవనోపాధి కోసం వారు బాల్యంలోనే పనులు చేయకుండా వారికి చేయూత అందించాలి. బాలకార్మిక వ్యవస్థ కొనసాగడంలో సమాజమే కీలకంగా నిలుస్తోంది. పిల్లల జీవితాలను, సామాజిక పరిస్థితులను బాల కార్మిక వ్యవస్థ ఎలా ప్రభావితం చేస్తుందో తెలియకపోవడం వల్లనే అది ఇంకా ఉనికిని చాటుకొంటోంది. తక్కువ వేతనంతో ఎక్కువ సమయం పనిచేయించుకోవచ్చనే ఉద్దేశంతో యజమానులు పిల్లలను పనుల్లో నియమించుకుంటున్నారు. బాలకార్మికుల నిషేధ చట్టాల గురించి యజమానులకు తెలియజెప్పాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. ప్రభుత్వ విధులకు ప్రజల మద్దతు తోడైతే బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం పెద్ద కష్టం కాదు. బాలలే రేపటి దేశ భవిష్యత్తు అనే వాస్తవాన్ని సమాజానికి వివరించి దేశ సౌభాగ్యానికి పిల్లల చదువు, వారి సరైన ఎదుగుదల అత్యంత కీలకమని అర్థమయ్యేలా చేయాలి.

## కొరవడుతున్న పురోగతి

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉన్న అవకాశాలను గుర్తించేందుకు 1979లో గురుపాదస్వామి కమిటీని కేంద్రం నియమించింది. ఆ కమిటీ సిఫార్సుల ఆధారంగా 1986లో బాలకార్మిక వ్యవస్థ నిషేధ, నియంత్రణ చట్టం తెచ్చారు. ప్రమాదకర వృత్తుల్లో పనిచేస్తున్నవారి పునరావాసంపై దృష్టి సారించేందుకు 1987లో జాతీయ విధానాన్ని రూపొందించారు. 1988 నుంచి కార్మిక, ఉపాధి కల్పనా మంత్రిత్వ శాఖ బాలకార్మికుల పునరావాసానికి పెద్ద సంఖ్యలో పథకాలను అమలు చేసింది. పలు స్వచ్ఛంద సంస్థలు బాలల విద్య, ఇతర వసతుల కల్పనకు కృషిచేసినా ఫలితం దక్కలేదు. బాలకార్మికుల సమస్యను ఎదుర్కోవడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నా పేదరికం, నిరక్షరాస్యత వంటి కారణాల వల్ల పురోగతి కొరవడుతోంది.

## బడికి దూరం

పేదరికం, ప్రభుత్వ అరకొర విద్యా సదుపాయాలు బాలకార్మిక వ్యవస్థ కొనసాగడానికి కారణాలని బీబీసీ నివేదిక నిర్ధారించింది. బాలురతో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో బాలికలు చదువుకు దూరమై, ఇంటి పనుల్లో నిమగ్నమవుతున్నారని యునిసెఫ్ గుర్తించింది. పాఠశాల అందుబాటులో ఉన్నా విద్యావ్యయం భరించలేకపోవడం, బడుల్లో ఎదురయ్యే వేధింపులు, లింగ దుర్విచక్షణ వంటి కారణాలతో ఎక్కువ మంది బాలికలు చదువును మధ్యలోనే వదిలేస్తున్నారు. పిల్లల సంపాదన కుటుంబ మనుగడకు కీలకమని తల్లిదండ్రులు భావించడమూ పిల్లలు బడికి దూరంకావడానికి ఒక కారణం. కొన్ని కుటుంబాల మొత్తం ఆదాయంలో 25 నుంచి 40శాతందాకా పిల్లల ద్వారానే సమకూరుతున్నట్లు అంచనా.

---

# వెల్దుర్తిలో ఇద్దరు టీడీపీ నాయకుల దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)


దారి తీసింది. గుండ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు శనివారం సాయంత్రం మండాది బోడు వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించారు. అయితే, ఈ ఘటన వెనక సాధారణ రోడ్డు ప్రమాదమేనా లేక పూర్వనిర్దేశిత హత్యా? అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

చనిపోయిన ఇద్దరూ తెలంగాణలోని ఓ శుభకార్యానికి హాజరై తిరిగివస్తుండగా వారి వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిందని ప్రాథమిక సమాచారం. కానీ, వాహనంపై ముందుగానే పథకం ప్రకారం దాడికి దిగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికులు ఈ సంఘటన వెనక రాజకీయ ఆధిపత్య పోరు ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో బోదెలవీడు శివారులో సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు.

ఆయన మాట్లాడుతూ, "ఇది పూర్తిస్థాయి హత్య కేసుగా పరిశీలిస్తున్నాం. చనిపోయిన ఇద్దరూ టీడీపీకి చెందిన వారే. ప్రాథమికంగా దర్యాప్తులో బయటపడిన సమాచారం ప్రకారం, ఈ హత్య వెనక కూడా అదే పార్టీలోని వ్యక్తుల హస్తం ఉన్న ???సం ఉన్నట్లు అనుమానించవచ్చు. తోట చంద్రయ్య కుటుంబానికి ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా తెలిపాం," అని వెల్లడించారు.

ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేసి, సీసీ కెమెరా దృశ్యాలు, ఫోరెన్సిక్ ఆధారాల ద్వారా దర్యాప్తు ముమ్మరం చేశారు. గ్రామంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఈ సంఘటన రాజకీయంగా సంచలనం రేపింది. ఈ హత్యలపై మరింత సమాచారం అందాల్సి ఉంది.

# పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్‌గా మాదాల



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్:** పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా పిడుగురాళ్ళ పట్టణానికి చెందిన మాదాల కిరణ్ కుమార్ నియమితులు అయ్యారు. ఈ మేరకు వైఎస్సార్ సీపీ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. కాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ దఫా పిడుగురాళ్ళ పట్టణ పార్టీ పగ్గాలను అప్పగించేందుకు యువత వైపు మొగ్గు చూపినట్లు స్పష్టం అవుతోంది. మాదాల కిరణ్ కుమార్ ఆది నుంచి వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానిగా పిడుగురాళ్ళ పట్టణంలో అనేక కార్యక్రమాలు చేపట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. ప్రస్తుతం పిడుగురాళ్ళ పురపాలక సంఘం తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కిరణ్ కుమార్, గతంలో వైఎస్ జగన్ యూత్ రాష్ట్ర కార్యదర్శిగా, వైఎస్సార్ సీపీ యూత్ వింగ్ జిల్లా సంయుక్త కార్య దర్శిగా పని చేసిన అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో పార్టీ కిరణ్‌కుమార్‌కు పట్టణ పార్టీ పగ్గాలను అప్ప గించింది. ఈ సందర్భంగా మాదాల కిరణ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవి తనకు రావడానికి సహకారం అందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోని ప్రతి ఒక్క నాయకుడికి ధన్యవాదాలు తెలిపారు. పిడుగురాళ్ళ పట్టణంలో వైఎస్సార్సీపీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని మాదాల కిరణ్ కుమార్ చెప్పారు..

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




**తాడేపల్లి, మేజర్ న్యూస్:** మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో అమరావతి కంటి ఆసుపత్రి విజయవాడ వారి ఆధ్వర్యంలో శనివారం తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని అన్నారు. కంప్యూటర్‌పై నిర్ధారణ పరీక్షలు, షుగరు, బీపీ ఉన్నవారి కళ్లకు రెటీనా పరీక్షలు చేయడం జరిగిందని చెప్పారు. తలనొప్పితో బాధపడు తున్న వారికి ప్రత్యేక పరీక్షలు, కంటి పొర నిర్ధా రణ పరీక్షలు చేసి నట్లు తెలిపారు. తాడేపల్లి లోని పలు ప్రాంతాల నుంచి 172 మందికి కంటి పరీక్షలుచేయించు కోగా వారిలో 37 మందికి శుక్లం ఆపరేషన్లు 5 మందికి పొర ఆపరేషన్లు, 26 మందికి కళ్ళ జోళ్ళు అవసరమైనట్లు డాక్టర్లు వెల్లడించారు. మిగతా వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కంటి చికిత్స కోసం ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనునట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు,టీడీపీ నాయకులు గొర్ల వేణుగోపాల్ రెడ్డి, అద్దంకి మురళి, మండవ గోపాలరావు, కేళి వెంకటేశ్వరరావు, మేకా పుల్లారెడ్డి, కొర్రపాటి విజయ్ కుమార్, భాస్కర్ రావు, జి.నాగేశ్వరరావు, కె. మహాలక్ష్మి, అన్నెం కుసుమ, హరి కృష్ణ,గోపి, దుర్గారావు, అమరా వతి కంటి హాస్పిటల్ వైద్యులు డాక్టర్. అలీ, బ్రాంచ్ హెడ్ పలగాని కోటి రత్నం, స్వరూప్, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మర్రి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** వైసీపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మర్రి సుబ్బారెడ్డి నియమితుల య్యారు. అంద రినీ కలుపుకొని పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని మర్రి తెలిపారు. సుబ్బారెడ్డి నియమకం పట్ల వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

తనకు ఈ అవకాశం కల్పించిన జగనన్నకు, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డికి సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# కూటమి ప్రభుత్వంలోని అభివృద్ధి వేగం పంజుకుంది

## నగర మేయర్ నాని, ఎమ్మెల్యేలు నజీర్, మాధవి



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తు న్నామని, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో 3.15 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించడానికి శంకుస్థాపన చేయడం జరిగిందని నగర మేయర్ కోవేలమూడి రవీంద్ర తెలిపారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 54, 56 డివిజన్లలో 2.43 కోట్లతో, పశ్చిమ నియోజకవర్గంలోని 45వ డివిజన్లో 72.20 లక్షలతో సి.సి రోడ్లు, సి.సి డ్రైన్లు, త్రాగునీ పైప్ లైన్లు ఏర్పాటు చేయుటకు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నజీర్ మహ్మద్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవితో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో ప్రజావసరాల దృష్టిలో పెట్టుకొని స్థానిక శాసనసభ్యులు పలు అభివృద్ధి పనులు చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గుంటూరు నగరంలో సుమారు 5 వందల కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు, నగరంలో చిన్నపాటి వర్షానికే రోడ్ల పైకి వర్షపు నీరు నిలుస్తూ స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీటిని దృష్టిలో పెట్టుకొని స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గుంటూరు నగరంతో పాటు నగరంలో విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా ప్రాధాన్యతా క్రమంలో నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గుంటూరు నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. నగరాభివృద్ధికి నగరంలోని యం.యల్.ఎ లు, యం.యల్.సి లు, స్థానిక ప్రజా ప్రతినిధులను కలుపుకొని వెళ్తామని, వారి అభిప్రాయాల మేరకు అభివృద్ధి పనులు నిర్వహిస్తామని తెలియచేశారు.

ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నజీర్ మహమ్మద్ మాట్లాడుతూ గుంటూరు నగర పాలక సంస్థలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కలపనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాక తూర్పు నియోజకవర్గంలోని శివారు కాలనీలలో ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నూతనంగా డ్రైన్లు, రోడ్లు నిర్మించు టకు శంకుస్థాపనలు చేశామన్నారు. అలాగే గుంటూరు నగరం రాజధాని అమరావతి పరిధిలో ఉన్నందున భవిష్యత్ అవసరా లను దృష్టిలో ఉంచుకొని పలు అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 45వ డివిజన్లో 72.20 లక్షలతో సి.సి డ్రైన్లు, రోడ్లు నిర్మించుటకు శంకుస్థాపన చేశామన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేస్తున్నా మన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో త్రాగు నీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నామని, అలాగే రానున్న వానా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వానలు పడ్డప్పుడు వర్షపు నీరు నిలువకుండా కాలువల్లో సిల్ట్ ను కూడా తీయించామన్నారు.

అలాగే పనులు చేస్తున్న గుత్తేదార్లు పనులను నిర్దేశిత సమయంలో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. సదరు కార్యక్రమంలో కార్పోరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, ఐశెట్టి కనకదుర్గ, మల్లవరపు రమ్య, ఈరంటి వరప్రసాద్, ఈ.ఈ సుందరామిరెడ్డి, జనసేన నాయకులు గాదె వెంకటేశ్వర రావు, టి.డి.పి నాయకులు దాసరి రాజా మాస్టర్, బి.జే.పి నాయకులు ఇతర టి.డి.పి, జనసేన నాయకులు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాల యాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### జూన్ నుండి అంగన్వాడీ కేంద్రాలలో వారానికి

# రెండు రోజులు ఎగ్‌ఫ్రైడ్ రైస్..

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**



అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందించే ఆహారంలో ప్రభుత్వం మార్పులు చేయనుంది. జూన్ నుండి కొత్త మెనూ అమలులోకి రానుంది. ఇందులో భాగంగా, మూడేళ్ల నుంచి ఆరేళ్ల పిల్లలకు వారానికి రెండుసార్లు ఎగ్‌ఫ్రైడ్ రైస్, ఉదయం ఉడికించిన శనగలు అందిస్తారు. అన్ని కూరల్లో మునగపొడిని చేర్చనున్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతల కోసం ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. ఈ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, పిల్లలు, గర్భిణీలు, శిశువులకు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి సేవలను అందిస్తున్న సంగతి తెలిసిందే. గురజాల నియోజకవర్గం విషయానికి వస్తే మొత్తం 315 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. 312 ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు ఉండగా. 3 మినీ అంగన్వాడీలు మొత్తం 315 వరకూ ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. అయితే ఈ అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందించే ఆహారం మరింత బలవర్ధకంగా, పోషకాలతో కూడి ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చిన్నారులకు మరింత రుచికరమైన ఆహారం అందించేలా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆహార మెనూలో స్వల్ప మార్పులు చేయనుంది . జూన్ నుంచి ఈ విధానం అమలు చేయనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరు ఏళ్లలోపు చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నారు. మూడేళ్లలోపు ఉన్నవారికి బాలామృతం.. మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు ఉన్న వారికి ఉడికించిన కోడిగుడ్డు, 100 ఎంఎల్ పాలు, మధ్యాహ్నం భోజనం అందిస్తారు. అయితే గతంలో ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు ఉన్నవారిని ఒకే గ్రూపుగా పరిగణించేవారు. కానీ ప్రస్తుతం ఈ విధానంలో మార్పులు చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆరు నెలల నుంచి ఏడాదిలోపు ఉన్నవారిని ఒక గ్రూపుగా, ఏడాది నుంచి మూడేళ్లలోపు ఉన్నవారిని మరో గ్రూపుగా విభజించారు. ఇక మూడేళ్ల నుంచి ఆరు ఏళ్లు ఉన్న వారికి వారంలో రెండు సార్లు ఎగ్‌ఫ్రైడ్ రైస్ అందించాలని తాజాగా నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఉదయం ఉడికించిన శనగలు అందిస్తారు. ఇక అన్ని కూరల్లోనూ మునగపొడిని చేర్చాలని నిర్ణయించారు. వీటితో పాటుగా మూడేళ్లలోపు వారికి ఇచ్చే బాలామృతంలో తీపిని తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూన్ నెల నుంచి ఈ మార్పును అమలు చేయనుంది. మరోవైపు అంగన్వాడీ కేంద్రాల ఆహారం మెనూలో అన్నం, గోధుమలు, రాగి వంటి పిండి పదార్ధాలతో పాటుగా కందిపప్పు, మినపప్పు వంటి ప్రోటీన్ పదార్ధాలు ఉండేలా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. అలాగే సీజనల్ కూరగాయలు, పాల ఉత్పత్తులు, గుడ్డు, పోషకాహార సప్లిమెంట్లు ఉండేలా చర్యలు తీసుకుంటోంది.

## కన్నుల పండుగగా వీరాంజనేయస్వామి రథోత్సవం



**గుంటూరు, మేజర్ న్యూస్:**

హనుమజ్జయంతి సందర్భంగా శ్రీనివాసరావుతోట శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో వెలసిన శ్రీ సువర్చలా సమేత శ్రీ వీరాంజనేయస్వామి ఉత్సవ మూర్తులను శనివారం ప్రత్యేక ఒంటె వాహనంపై మంగళ వాయిద్యాల మధ్య నగర పురవీధుల్లో ఊరేగించారు. శ్రీనివాసరావుతోట, వడ్డెర గూడెం మీదుగా రామనామ క్షేత్రం మీదుగా అత్యంత వైభోపేతంగా ఊరేగింపు సాగింది. ఊరేగింపు ఆద్యంతం మహిళా భక్తులు స్వామి వారికీ హారతిలిస్తూ ముందుకు సాగారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. మహిళలు నిర్వహించిన కోలా టం ప్రత్యేక ఆకర్షణగా ఆకట్టుకుంది. ఆలయ పూజారి శ్రీమాన్ కోగంటి పవన్ కుమార్ నేతృత్వంలో స్వామి వారికీ ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఊరేగింపు తదితర కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, తోట వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు పుప్పాల నాగయ్య పర్యవేక్షించారు. నారదాసు కోటేశ్వరరావు, తోట శంకరరావు, నరసింహారావు, రాయల్, కోటేశ్వరరావు, రాసంశెట్టి శ్రీను, ఆంజినేయులు, కేశవదాసు, ఆళ్ళహరి, మెహన్ రావ్, కనకమాలక్ష్మి, రాజేశ్వరి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ చట్టంపై న్యాయ అవగాహన సదస్సు..



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:-**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి సూచనల మేరకు పిడుగురాళ్ళ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి.ప్రవల్లిక ప్యానెల్ న్యాయవాదులకు, పారా లీగల్ వాలంటీర్లకు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నుండి మహిళల రక్షణ చట్టంపై న్యాయ అవగాహనా సదస్సు శనివారం ది. 24. 05. 2025 న స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్ట్ హాల్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి ప్రవల్లిక మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు (నివారణ, నిషేధం, పరిష్కార) చట్టం 2013 ఒక మహిళ గౌరవంగా జీవించే హక్కును, ఏదైనా వృత్తిని చేపట్టే హక్కును, పోష్ చట్టం కార్యాలయాన్ని సందర్శించిన ప్రతి మహిళకు లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పిస్తుందని తెలియజేసారు. ఒక మహిళ తన కార్యాలయంలో లేదా మరొక వ్యక్తి కార్యాలయంలో లైంగిక వేధింపులను ఎదుర్కొంటే ఫిర్యాదు చేసే విధానాన్ని తెలియజేసారు. అదేవిధంగా మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించటానికి, చదువు, ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర రంగాల్లో తమను తాము నిరూపించుకోవటానికి కృషి చేయాలని తెలియచేసారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండ సమాజానికి భయపడకుండా వారికి తగిన ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకునట్లైతే కుటుంబానికి దేశ అభివృద్ధికి తోడ్పడిన వారు అవుతారని అందుకుగా మహిళలు కృషి చేయాలనీ తెలియచేసారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె కుమారస్వామి, ప్యానెల్ న్యాయ వాదులు జి.రమేష్ , పి.చంద్రకళ, పారా లీగల్ వాలంటీర్ నాగార్జున, పి నవ్య, వి రామకృష్ణ, న్యాయవాదులు ఏ సీతారామయ్య, ఎస్ వి కోటేశ్వరరావు, అయాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమును విజయవంతం చేసిన ప్యానెల్ న్యాయవాదులకు, పారా లీగల్ వాలంటీర్లకు, బారు అసోసియేషన్ సభ్యులకు న్యాయమూర్తి టి.ప్రవల్లిక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈనెల 31న జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**



ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఈనెల 31వ తేదీన 10:30 గంటల నుండి జరుగుతాయని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యని ర్వహణ అధికారి జ్యోతి బస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సమావేశానికి ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షత వహిస్తారని తెలియజేశారు. ఒకటి, రెండు, నాలుగు ,ఏడు స్థాయి సంఘ సమావేశాలకు చైర్మన్ క్రిస్టినా అధ్యక్షతన దొరుకుతాయని తెలిపారు. 3, 6 స్థాయి సమావేశాలకు వైస్ చైర్మన్లు ఎస్ సొంటి రెడ్డి నర్సిరెడ్డి, బత్తుల అనురాధలు అధ్యక్షులుగా వ్యవహరిస్తారని చెప్పారు. ఐదవ స్థాయి సంఘ సమావేశానికి తెనాలి జడ్పిటిసి పిల్లి ఉమాప్రణతి అధ్యక్షత వహిస్తారని సి ఈ ఓ తెలియజేశారు.

# నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పీ

## జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని, వేగ నియంత్రకాలు ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులను అవసరమైన చోట ను ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని సూచించారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రతి



పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రతిరోజు దాడులు నిర్వహించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి వారిని పూర్తిస్థాయిలో కట్టడి చేస్తే నేరాలు కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. జిల్లా ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ 112 ఎమర్జెన్సీ నెంబర్ల నుండి వచ్చు కాల్స్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాటి పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. కాల్ వచ్చిన సమయం మరియు సంఘటన స్థలానికి చేరుకున్న సమయాన్ని పరిగణలోకి తీసుకొని నిర్లక్ష్యంగా స్పందించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అధికారులను హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నాటుసారా తయారీ, క్రయ విక్రయాల విచారణ దశలో వున్న కేసులను సాంకేతిక పరిజ్ఞాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి వేగవంతంగా దర్యాప్తు చేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ వేయాలన్నారు. కోర్టులో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత డిఎస్పీ, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు స్వయంగా పర్యవేక్షించుకోవాలన్నారు. సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా న్యాయమూర్తి ఎదుట సాక్ష్యం చెప్పేవిధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. నిందితుడికి కోర్టు శిక్ష విధించినప్పుడే మనం బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. ఈ నెలలో ఈపూరు, ముప్పాళ్ళ చిలకలూరిపేట రూరల్ మరియు నరసరావుపేట ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లోని 5 కేసులలో కోర్టు శిక్ష విధించడం జరిగింది. ముఖ్యంగా ఈ నెలలో నరసరావుపేట ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు తన్నీరుఅంకమ్మ రావు ముళ్ళపంది అను ముద్దాయి కి



జీవిత ఖైదు, మరణ శిక్ష వేయించడానికి, అదేవిధంగా ముప్పాళ్ళ చిలకలూరిపేటలిరూరల్ ఈపూరు కేసులలో జీవిత ఖైదు శిక్షలు వేయించడానికి కృషిచేసిన పోలీసు అధికారులను మరియు సాక్షాలను, నేరం జరిగిన ఇతివృత్తాంతాలను ప్రాసిక్యూషన్ ముందు ప్రవేశపెట్టిన ఏ పి పి దేశి రెడ్డి మల్లారెడ్డి ని, ఎం డి. సిరాజుద్దీన్ (జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్) లాల్ సింగ్ లక్ష్మీరాం నాయక్ (సీనియర్ ఏపీపీ) ని ఎస్పీ స్వయంగా సన్మానించి మెమొంటోతో సత్కరించినారు. ప్రతిభ కనబరిచిన కంప్యూటర్ ఆపరేటర్లకు, కోర్టు, క్రైమ్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ లకు ఎస్పీ ప్రశంసా పత్రాలను మరియు మెమొంటో లను ఇచ్చారు. ఈ సమావేశంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పి అడ్మిన్ జె.వి.సంతోష్, నరసరావుపేట డిఎస్పి కే. నాగేశ్వరరావు సత్తెనపల్లి డిఎస్పి ఎం.హనుమంతరావు, ఆర్ ఐ లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో టీడీపీ విస్తృతస్థాయి సమావేశం



సత్తెనపల్లి మేజర్ న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సూచనల మేరకు సత్తెనపల్లి పట్టణం, రఘురామ్ నగర్ ప్రజా వేదికలో సత్తెనపల్లి పట్టణ అనుబంధ కమిటీల పేర్లు నమోదు కొరకు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ, వివిధ హొదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల అధ్యక్షుడిగా నాగేశ్వరరావు..

**మాచవరం మేజర్ న్యూస్ :**

మాచవరం మండలంలోని రేషన్ డీలర్ల అసోసియేషన్ ఎన్నికలు శనివారం. ఎన్నికల్లో భాగంగా మండల అధ్యక్షులుగా గల్లా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా జక్కుల అంకారావు, సెక్రెటరీగా మల్లికార్జున రావులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గల్లా నాగేశ్వరరావు మాట్లాడుతూ రేషన్ డీలర్ గా అవకాశం కల్పించిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రేషన్ డీలర్ల యూనియన్ తరపున నన్ను అధ్యక్షులుగా అవకాశం కల్పించిన వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో యూనియన్ తరపున హక్కులకై పోరాడుతామన్నారు. ఈ ఎన్నికల్లో మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొనడం జరిగింది.



## నేడు ప్రసన్నాంజనేయ స్వామి వార్షిక జయంతి వేడుకలు : సర్పంచ్ రామారావు

మాచవరం, మేజర్ న్యూస్ :

మాచవరం మండలం ఆకు రాజు పల్లి ప్రసన్నాంజనేయ స్వామి వారి వార్షిక జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహి స్తున్నట్లు ఆలయ పూజారి కృష్ణమాచార్యులు శనివారంతెలిపారు. ప్రతి సంవత్సరం లాగే స్వామివారికి తెల్లవారుజామున పంచామృతలతో అభిషేకాలు నిర్వహిస్తారు అన్నారు స్వామి వారి వార్షిక జయంతి సందర్భంగా కొత్తపాలెం గ్రామస్తులు మరియు దాతల సహాయంతో వేలాది మందికి మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు అలాగే కొత్తపాలెం గ్రామస్తులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రభలను ఏర్పాటు చేసి ఊరేగింపుగా ఆకురాజుపల్లి వరకు ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ సందర్భంగా ప్రత్యేక విద్యుత్తు అలంకారాలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు హాజరవుతారు కాబట్టి దేవస్థాన కమిటీ ఇప్పటికే ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.



## మాచవరం విద్యుత్ సెక్షన్‌కు ఐదు ప్రతిభ అవార్డులు : విజయ్ కుమార్

**మాచవరం మేజర్ న్యూస్:**

మాచర్ల డివిజన్ పరిధిలో మాచవరం మండలం విద్యుత్ అధికారులకు ఐదు అవార్డులు అన్యాయని లైన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ శనివారం తెలిపారు మాచర్ల డివిజన్ పరిధిలో నాగార్జునసాగర్ వి.పి సౌత్ నందు పల్నాడు జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ మరియు పల్నాడు సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ మాచర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ వారు ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పురస్కారాలను నిర్వహించారు ఇందులో మాచవరం విద్యుత్తు వినియోగదారుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేసి ఉత్తమ అవార్డులు గెలుచుకున్నామన్నారు అలాగే మాచవరం సెక్షన్ ఇంచార్జి కూడా ఈ పురస్కారాలు లభించేది అన్నారు మాచవరం మండలం లైనింగ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ మహేష్ బాబు లకు మరియు సెక్షన్ ఆఫీసర్ కు ఈ అవార్డు దక్కినన్నారు ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా ఇంజనీర్ పి విజయకుమార్ పల్నాడు జిల్లా ఎస్పీఓ



వెంకటేశ్వరరావు మాచర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హత్యల్లో పిన్నెల్లి సోదరుల హస్తం..

## - మాచర్ల నియోజకవర్గంలోని పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేయాలి..

## - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో జరిగిన జంట హత్యలు పోలీసు నిఘా వ్యవస్థకు చెంపపెట్టు లాంటిదని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు. శనివారం మండల పరిధిలోని గుండ్లపాడుకు చెందిన టిడిపి నాయకులు, అన్నదమ్ములైన జువిశెట్టి వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావులను ప్రత్యర్థి వర్గం కారుతో గుద్ది మరి, అత్యంత దారుణంగా హత్య చేశారు. మందాది, బోదలవీడు మార్గం మధ్యలో జరిగిన ఈ ఘటనపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం పోలీసులు చర్య తీసుకొని ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని సూచిం చారు. ఈ సందర్భంగా ఘటనా స్థలానికి చేరుకొని.., బాధిత కుటుంబాన్ని పరామర్శించి అనంతరం మీడియాతో ఆయన మాట్లా డారు. మాచర్ల నియోజకవర్గంలో రాక్షసత్వం రాజ్యం మేలుతుందని, అందుకు నిదర్శనమే పోలింగ్ ముందు..., పోలింగ్ రోజు ప్రజలందరూ చూశారని ఆయన చెప్పుకొచ్చారు. ఆ ఘటనలపై కచ్చితంగా పోలీసు వారు సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆయన కోరారు. మాచర్లలో శాంతిభద్రతలకు విఘాతం కలిగితే.., ప్రజా స్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**పోలీసు వ్యవస్థలో కచ్చితంగా ప్రక్షాళన జరగాలి..!**

అత్యంత సమస్యాత్మకమైన గుండ్లపాడులో శాంతిని నెలకొల్పేం దుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నమని.., కానీ పోలీసు నిఘా వ్యవస్థ నిర్లక్ష్యం వహిస్తుందని ఎమ్మెల్యే జూలకంటి వాపోయారు. గొడవలకు, అల్లర్లకు, దాడులకు తెగబడుతున్న వ్యక్తులను పిలిచి హెచ్చరించడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలో హోంగార్డు వద్ద నుంచి కానిస్టేబుల్స్ వరకు కోవర్ట్ పాత్ర పోషిస్తూ ఇక్కడ లా అండ్ ఆర్డర్ ను అపహాస్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ స్థాయిలో పోలీసు వ్యవస్థలో సమూల ప్రక్షాళన జరిగితేనే ఇటువంటి దాడులు హత్యలు ఆగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**హత్యల్లో పిన్నెల్లి సోదరుల పాత్ర..!**

గుండ్లపాడు టిడిపి కార్యకర్తల జంట హత్యలు పిన్నెల్లి సోదరుల ప్రోద్బలంతోనే జరిగిందని ఎమ్మెల్యే జూలకంటి వాపోయారు. వర్గపోరు రెచ్చకొట్టి హత్యలకు దారి తీసేలా వ్యూహరచన చేయడంలో పిన్నెల్లి సోదరుల పాత్ర ఉంది ఆరోపించారు. హత్య చేసిన వారు. హత్యలకు పురిగొల్పిన ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్య రాజకీయాల సంస్కృతిని సమూలంగా రూపు మాపేందుకు ఒకపక్క ప్రయత్నాలు చేస్తుంటే, నియోజకవర్గంలో అశాంతిని పురికొల్పేల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# యోగాంధ్ర శిక్షణ ప్రారంభం




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** యోగాంధ్ర సాధన లక్ష్యంగా ప్రారంభించిన యోగా మంత్ లో భాగంగా 100 మంది టిఓటిల, మాస్టర్ ట్రైనీలకు యోగా శిక్షణా కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా శనివారం ప్రారంభమయ్యింది.ఆన్‌లైన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా శిక్షణ ఇచ్చారు. గ్రామస్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు ఒక్కో సచివాలయం పరిధిలో 7గురిని ఎంపిక చేసి, వీరికి ఆదివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

వీరి ద్వారా బ్యాచ్‌కు 50 మంది చొప్పన గ్రామాల్లో విడతల వారీగా యోగా శిక్షణా కార్యక్రమం జరుగుతుంది. యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేయనున్నారు. దీనిలో భాగంగా ఈ నెల 26వ తేదీ సోమవారం నుంచి మండలాలు, మున్సిపాల్టీల్లో భారీ ఎత్తున ర్యాలీలు జరగనున్నాయి. దీనిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల ప్రతినిధులు భాగస్వాములు కానున్నారు.

# ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహిస్తున్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. నాలుగో శనివారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 32 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరజ్ మాట్లాడుతు జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకం గా చొరవ తీసుకొని ప్రతి నెల నాలుగువ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశం ప్రజలు ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర విలాస్ రైల్వే బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పులి శ్రీనివాస్ తో కలిసి శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులపై ఆర్ అండ్ బి, మున్సిపల్ , పోలీస్ , రైల్వే , విద్యుత్ , బిఎస్ఎన్ఎల్, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబీ పనులకు సంబంధించి పిల్లర్ల నిర్మాణ పనులు రెండు వారాల్లో ప్రారంభించేలా నిర్మాణ ఏజెన్సీని సమన్వయం చేసుకుంటూ మున్సిపల్ ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ ఏజెన్సీకి హిందూ కళాశాల వైపు, లాడ్జి సెంటర్ వైపు ఫ్రీ కాస్ట్ మెటీరియల్ సిద్ధం చేసుకోవ దానికి గుర్తించిన స్థలాలను మరోసారి పరిశీలించి మంగళవారం నాటికి వివరాలు తెలియచేయాలన్నారు. ఆర్ఓబీ నిర్మాణా ప్రాంతంలోని విద్యుత్ స్తంభాలను పక్కకు తరలింపుకు మరోసారి విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి ఎస్టిమేషన్లను మున్సిపల్ శాఖకు అందించాలన్నారు. ఆర్ఓబీ పనులు సజావుగా కొనసాగేలా సంబంధిత శాఖలు నిర్మాణ ఏజెన్సీతో నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసు కోవాలన్నారు.

సమావేశంలో డిఆర్ఓ ఎన్ఎస్ కె ఖాజావలి, కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి ఓ ఎస్ డి రూప్ కుమార్, ట్రాఫిక్ డిఎస్పి రమేష్ బాబు నగరపాలక సంస్థ ఎస్ఈ నాగమల్లేశ్వర రావు,ఆర్ అండ్ బి ఈఈ సమర్పణ రావు, విద్యుత్ శాఖ ఈఈ నాగేశ్వరరావు , రైల్వే డిఈ భరత్, బిఎస్ఎన్ఎల్ డిఈలు రఘురాం, నాగరాజు, ట్రాఫిక్ సిఐలు అశోక్ కుమార్ , సింగయ్య, నిర్మాణ ఏజెన్సీ లక్ష్మణ్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూ ఆర్ కోడ్ లేదా వెబ్సైట్ లింక్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలి




**గుంటూరు, మేజర్ న్యూస్:** జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రజలందరి భాగస్వామ్యం పెద్ద ఎత్తున కావాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా పాల్గొనేందుకు ప్రతి ఒక్కరూ క్యూ ఆర్ కోడ్ లేదా వెబ్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలని సూచించారు. నమోదు చేసుకున్న వారు ఏ కారణం చేతనైనను యోగా రోజున పాల్గొన లేకపోయినా ఇబ్బంది లేదన్నారు. జూన్ 21వ తేదీన మీ సమీపాన ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల వద్ద, తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన యోగా కేంద్రాల వద్ద పాల్గొనవచ్చునని స్పష్టం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలు భాగస్వామ్యం పెద్ద ఎత్తున కావాలనే ధ్యేయంతో క్యూ ఆర్ కోడ్ లేదా వెబ్సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ నమోదు కావాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంటర్నేషనల్ యోగాలో పాల్గొనేందుకు లింకు ద్వారా నమోదు కావాలని సూచించారు https://yogandhra.ap.gov.in/#/home/launchone ముందుగా పై లింక్ ఓపెన్ చేయాలని, తదుపరి స్క్రీన్ లో కింద ఉన్న లాంచ్ క్లిక్ చేయాలని, తదుపరి స్క్రీన్ లో పైన ఉన్న రిజిస్టర్ క్లిక్ చేయాలన్నారు. తదుపరి స్క్రీన్ లో ఈ క్రింది వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని, చివరగా ఓటీపీతో కన్ఫర్మ్ చేయాలని వివరించారు. నమోదుకు మొబైల్ నెంబరు, ఆధార్ నెంబరు, పుట్టిన తేదీ, చిరునామాలను పొందుపరచాలని సూచించారు.

# టీడీపీకి బలం, బలగం కార్యకర్తలే

- టీడీపీ సీనియర్ నేత కరిముల్లా కుటుంబానికి ఎమ్మెల్యే నసీర్ పరామర్శ
- పెమ్మసాని రవితో వెళ్లి ఆర్థిక సాయం అందజేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**



"తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగం.. ఆ కార్యకర్తల కోసమే నిరంతరం మా పోరాటం" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట మైనార్టీ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా గుండెపోటుతో మరణించారు. శనివారం కరిముల్లా కుటుంబ సభ్యులను పెమ్మసాని రవితో కలిసి ఎమ్మెల్యే నసీర్ పరామర్శించారు ఈ సందర్భంగా కరిముల్లా కుటుంబ సభ్యులకు టీడీపీ కార్యకర్తల నిధితోపాటు తమ వంతు ఆర్థిక సహాయం కలిపి రూ.6 లక్షలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో 30 ఏళ్లకుపైగా క్రియాశీలకంగా వ్యవహరించిన కరిముల్లా లేని లోటు పార్టీకి తీర్చలేనిదని చెప్పారు. మైనారిటీల కోసం కరిముల్లా చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తన భుజస్కందాలపై వేసుకొని పోరాడారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి నాయకుడు దూరమవడం చాలా తీవ్రంగా కలిసి వేసిందని పేర్కొన్నారు. కరిముల్లా కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున అండగా నిలుస్తామని, వారి కుటుంబంలో పిల్లలకు విద్య, ఉద్యోగాల విషయంలో అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శంకరి శ్రీనివాస్, ఎల్లావుల అశోక్, డివిజన్ అధ్యక్షులు తాడిపోయిన చిన్న బుజ్జి,Ex డిప్యూటీ మేయర్ గౌస్, జాగర్లమూడి శ్రీనివాస్, క్లస్టర్ చెల్లా ఆంజనేయ ప్రసాద్,జమీర్, వంగరు ఏడుకొండలు, గోల్డ్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మీకు కనీస కృతజ్ఞత లేదు..

- సినిమా వాళ్లెవరూ వ్యక్తిగతంగా రావద్దు..
- డిప్యూటీ సీఎం పవన్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగు చిత్రసీమలో ఉన్నవారికి ఏపీ ప్రభుత్వం పట్ల కనీస కృతజ్ఞత లేదని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శనివారం అసహనం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అవుతున్నా తెలుగు సినీ సంఘాల ప్రతినిధులు రాష్ట్రముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఎలా ఛీత్కరించిందో మరిచిపోయారని, కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుందని అన్నారు. మీరు ఇచ్చిన ఈ రిటర్న్ గిఫ్ట్‌ను తగిన విధంగానే స్వీకరిస్తానని అన్నారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. తమ డిమాండ్‌లు నెరవేర్చాలని లేకపోతే, జూన్ 1 నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు బంద్ అంటూ ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు హెచ్చరించిన సంగతి తెలిసిందే. తాజాగా ఫిల్మ్ ఛాంబర్‌లో జరిగిన సమావేశం తర్వాత అలాంటిదేమీ లేదని ప్రకటించిన నేపథ్యంలో పవన్‌కల్యాణ్ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.




### గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులు మర్చిపోయారా?

"ఆంధ్రప్రదేశ్‌లో సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా, ఒక్కసారైనా గౌరవ సీఎం చంద్రబాబును కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం ఒక్కసారి కూడా రాలేదు. 'అందరూ కలిసి రావాలి' అని పిలుపునిచ్చినా సానుకూలంగా స్పందించలేదు. అగ్ర నటులు, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఏ విధంగా ఛీత్కరించుకుందో అందరూ మర్చిపోయారు. నాటి ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో ఎన్ని ఇబ్బందులు పెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా"

### ఇక వ్యక్తిగతంగా రావద్దు

"ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు' అని చెప్పాను. అయినా, ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమా టోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూనే ఉంది. మీరు ఇచ్చిన ఈ రిటర్న్ గిఫ్ట్‌ను తగిన విధంగానే స్వీకరిస్తా. ఇక నుంచి వ్యక్తిగత విజ్ఞాపనలు, చర్చలకు తావులేదు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తా. వాటినే సంబంధిత విభాగాలకు పంపిస్తా" అని ఉప ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్ర పరిశ్రమపై తన అభిప్రాయాన్ని ఘాటుగా ప్రకటన రూపంలో తెలియజేశారు.

### రాష్ట్రంలో థియేటర్లు, మల్టీప్లెక్స్‌లపై పవన్‌కల్యాణ్ ఆరా

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సినిమా థియేటర్ల నిర్వహణ, ప్రేక్షకులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యవేక్షణలో సంబంధిత శాఖలతో చర్చించారు. ప్రేక్షకుల నుంచి ప్రభుత్వానికి తరచూ వస్తున్న ఫిర్యాదుల్లో సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలు అత్యధికంగా ఉండటం, మంచి నీళ్ల సదుపాయం కూడా సక్రమంగా లేకపోవడం. వీటిపైనా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయనున్నారు. విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, రాజమహేంద్రవరం, గుంటూరు, కాకినాడ, తిరుపతి తదితర నగరాల్లో ఉన్న మల్టీప్లెక్స్‌ల నిర్వహణ వాటిలోని టికెట్ ధరలు, ఆహార పదార్థాల ధరలపై కూడా దృష్టి సారించనున్నారు. సినిమా రూపకల్పన నుంచి వాణిజ్యం వరకూ 24 విభాగాల్లో నైపుణ్యాల పెంపుదల, అధునాతన సాంకేతికత వినియోగంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని పవన్‌కల్యాణ్ యోచిస్తున్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు.. పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

ఎం.ఏడుకొండలు
సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి
సెల్ : 9030880455

జి.హిరణ్మాయి (కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

చెట్టిపోగు కాశి
దాచేపల్లి రిపోర్టర్
సెల్ : 9963343327

శేషగిరి రాజు
మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 8341408201

వై.ఏసుబాబు
గురజాల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 9701250872

బి.పూర్ణచంద్రరావు
సత్తెనపల్లి రిపోర్టర్
సెల్ : 9866246951

చెవుల రంగారావు
మెడికల్ రిపోర్టర్, గుంటూరు
సెల్ : 9490544635

యం.కృష్ణ
మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9393309149

వి.రవికుమార్
తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 99083 38200

డి. చైతన్య
వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9381968453

జి.ఏలియా
ముప్పాళ్ళ రిపోర్టర్
సెల్ : 9392231959

వి.వెంకటరెడ్డి
బొల్లాపల్లి రిపోర్టర్
సెల్ : 80191 99991

బి.సాంబశివరావు
రాజుపాలెం రిపోర్టర్
సెల్ : 9949382676

రమేష్
దుగ్గిరాల రిపోర్టర్
సెల్ : 9866782780

ఎస్.వెంకటేశ్వర్లు
పెదకాకాని రిపోర్టర్
సెల్ : 9948175840

కె.నాగరాజు
రిపోర్టర్, గుంటూరు
సెల్ : 7799881000

డి.రమేష్
ఈపూరు రిపోర్టర్
సెల్ : 9110734898

పి.లక్ష్మీనారాయణ
నూజెండ్ల రిపోర్టర్
సెల్ : 9666474953

ఎస్.కె. రవూఫ్
శావల్యాపురం రిపోర్టర్
సెల్ : 7989434737

అక్కిరెడ్డి
నరసరావుపేట మెడికల్ రిపోర్టర్
సెల్ : 9849134987

పి.మణికంఠ
మాచర్లటౌన్ రిపోర్టర్
సెల్ : 7013169885

ఎస్.డి.మహబూబ్
మాచర్ల క్రైం రిపోర్టర్
సెల్ : 9989124898

పి.వెంకటేశ్వర్లు
దుర్గి రిపోర్టర్
సెల్ : 8185815858

టి.శ్రీకాంత్
వెల్దుర్తి రిపోర్టర్
సెల్ : 9912818723

ఎస్.విజయభాస్కర్
గుంటూరు రిపోర్టర్
సెల్ : 9440822538

షేక్ నాగూర్
నకరికల్లు రిపోర్టర్
సెల్ : 98489 26300

ఎం.కోటేశ్వరరావు
మాచవరం రిపోర్టర్
సెల్ : 6303775169

డి.మల్లికార్జునరావు
యడ్లపాడు రిపోర్టర్
సెల్ : 8309237441

పి.ఆనంద్
వినుకొండ రూరల్ రిపోర్టర్
సెల్ : 8125125239

నాగరాజు
మంగళగిరి టౌన్ రిపోర్టర్
సెల్ : 9032258913

రమేష్
నరసరావుపేట రూరల్ రిపోర్టర్
సెల్ : 7075942600

తేళ్ల రవీంద్రబాబు
గుంటూరు రిపోర్టర్
సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.